నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 15(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నేడు ప్రజావాణి నిర్వహిస్తున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను నేరుగా అధికారులను కలిసి రాతపూర్వకంగా తెలియజేయవచ్చు. సర్కిల్ కార్యాలయాల్లో పరిష్కారం కాని వాటి గురించి జోనల్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేసి పరిష్కారం కోరవచ్చు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 15(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 23, వంకాయ 23, బెండకాయ 35, పచ్చి మిర్చి 45, బజ్జి మిర్చి 23, కాకరకాయ 38, బీరకాయ 40, క్యాబేజీ 15, బీన్స్ 55, క్యారెట్ 40, గోబి పువ్వు 23, దొండకాయ 18, చిక్కుడుకాయ 45, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 31, క్యాప్సికం 55, ఆలుగడ్డ 24, కీర 18, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 9-11, చామగడ్డ 33, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 24-30, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

'ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి'

కూకట్‌పల్లి, జూన్ 15(ఆంధ్రజ్యోతి): వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మూసాపేట డివిజన్ మోతినగర్ ప్రైవేట్ ఆస్పత్రి అత్యవసర విభాగం మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్‌తో కలిసి ఎంపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎర్ర స్వామి, శ్రీనివాస్‌చారి, రమేశ్‌నాయర్, శోభరాజన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

మీ కోసం..

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 15(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. మీ వార్డు పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు గల్లీల్లో రోడ్లు వేయలేదా? గుంతలు పడి ఉన్నాయా? రోడ్లపై నీరు నిలుస్తుందా? ఎవరైనా వ్యక్తిగత పనుల కోసం రోడ్లను తవ్వుతున్నారా?.. ఇలాంటివి ఏం ఉన్నా ఫోన్‌లో కూడా అధికారులకు సమాచారం అందించి వాటికి పరిష్కారం ఎప్పటిలోగా చూపుతారో అడిగి తెలుసుకోవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి.గోవర్ధన్ గౌడ్	9154299633
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్- జి.నిఖిల్ రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి, జి.ఆశా, ఏఈ	7331189482
బాలానగర్, సీహెచ్ సునీల్ కుమార్, ఏఈ	7331170683
కూకట్‌పల్లి, కె.సాయి ప్రసన్న, ఏఈ	7995007398
వివేకానందనగర్, ఆర్.నిఖిల్, ఏఈఈ	9948152336
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్. రమేష్	9909732030
హైదర్‌నగర్- సీలం రాజీవ్, ఏఈఈ	7995009083
ఆల్విన్‌కాలనీ, ఎస్.శరవాణి, ఏఈ	7337557252

మూసాపేట్ సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రమేష్	9949994029
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
బాలాజీనగర్, వర్షిణి, ఏఈఈ	9381121636
అల్లాపూర్, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్రవంతి	9701362691
మూసాపేట్, శైలజ, ఏఈఈ	9347357473
ఫతేనగర్- పొడుగు రాధాకృష్ణ, ఏఈఈ	9703896873

జన్మదిన శుభాకాంక్షలు



బీఆర్‌ఎస్ పార్టీ కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ అధ్యక్షుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆదివారం సర్దార్‌పటేల్ నగర్‌లోని ఆయన ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.
- కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

ఘనంగా వేంకటేశ్వరస్వామి ఊరేగింపు



పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉత్సవ మూర్తులను సూర్యప్రభ వాహనంపై ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివార్లను దర్శించుకున్నారు.
- కేపీహెచ్‌బీకాలనీ, జూన్, ఆంధ్రజ్యోతి)

క్రీడలతో మానసిక ఉల్లాసం



కూకట్‌పల్లి డివిజన్ వాసులకు ఆటవస్తువులు అందజేస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

కూకట్‌పల్లి, జూన్ 15(ఆంధ్రజ్యోతి): బిజీ లైఫ్‌తో ప్రజలు ఒత్తిడికి గురవుతున్నారని కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి డివిజన్‌కు చెందిన పలు అసోసియేషన్ల సభ్యులకు, యువకులకు క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్‌తో పాటు పలురకాల క్రీడా సామగ్రిని కార్పొరేటర్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీరం ధృడంగా అవుతుందన్నారు. ప్రతిరోజూ ఉదయం సాయంత్రం తమకు ఇష్టమైన క్రీడలను ఆడుకోవాలని సూచించారు. యువత మత్తుకు బానిస కాకుండా క్రీడల్లో రాణించాలన్నారు.

ముంపు సమస్యలకు పరిష్కారం దిశగా..



మూసాపేట డివిజన్‌లో వ్యర్థాలను తొలగించిన నాలా

- చర్యలు తీసుకుంటున్న అధికారులు
- ఓపెన్ నాలాల్లో పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు
- సాఫీగా వెళ్తున్న మురుగు
- స్లాబ్ వేసిన కాల్వల్లోనూ పూడిక తీయాలని కోరుతున్న ప్రజలు

కూకట్‌పల్లి, జూన్ 15(ఆంధ్రజ్యోతి): నాలాల్లో పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపుపై కూకట్‌పల్లి ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. కూకట్‌పల్లి డివిజన్ ప్రధాన నాలా వివేకానందనగర్ వడ్డెపల్లి ఎన్‌క్లేవ్ వద్ద ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి లక్కీబార్, ఏవీబీపురం, ప్రశాంత్‌నగర్, శ్రీశ్రీనగర్ మీదుగా బాలానగర్ పరిధిలోకి వెళ్తుంది. ఇప్పటికే ఇంజనీరింగ్ అధికారులు వ్యర్థాల తొలగింపు పనులను చేపట్టారు. వడ్డెపల్లి ఎన్‌క్లేవ్ నుంచి మొదలుకుని శ్రీశ్రీనగర్ వరకు నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలను ఇప్పటికే తొలగించారు. గాయత్రినగర్, దేవినగర్ ప్రాంతాల్లో వ్యర్థాలతో పాటు మట్టిని సైతం తొలగించారు. వర్షాకాలంలో వరద నీరు ఎక్కడా ఆగకుండా సాఫీగా వెళ్లేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. నల్ల చెరువు సమీపంలో ఎఫ్‌టీఎల్ సమీపంలో ఉన్న కాలనీల్లోని కొన్ని ఇళ్లకు మాత్రం వరదనీటితో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.



కూకట్‌పల్లి శ్రీశ్రీనగర్‌లో వ్యర్థాలను తొలగించిన అనంతరం నాలా

మూసాపేటలో..

మూసాపేట డివిజన్ పరిధిలోని స్నేహపురికాలనీ, బబ్బుగూడ, కబీర్‌నగర్‌తో పాటు పలు కాలనీల్లో నాలా ఉధృతంగా సాగుతుంది. ఇప్పటికే మూసాపేట ఇంజనీరింగ్ అధికారులు నాలాలో పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు పనులు పూర్తిచేశారు. వరదనీరు ఎక్కడా ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. అయితే మూసాపేటలోని చాలా కాలనీల్లో రోడ్లు ఇరుకుగా ఉండటంతో నాలాపై స్లాబ్ వేశారు. అక్కడక్కడ వ్యర్థాలను తొలగించేందుకు మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేశారు. వీటి నుంచే వ్యర్థాలు, పూడికను తీయాల్సి ఉంటుంది. బకెట్ క్లీనింగ్ ద్వారా వ్యర్థాలను తొలగిస్తామని అధికారులు చెబుతున్నారు.

వ్యర్థాలను తొలగిస్తున్నాం

వడ్డెపల్లి ఎన్‌క్లేవ్ నుంచి కూకట్‌పల్లి డివిజన్ నాలా ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి నేరుగా ఆస్‌బెస్టాస్ కాలనీ నుంచి ఏవీబీపురం, ప్రశాంత్‌నగర్ మీదుగా శ్రీశ్రీనగర్ నుంచి బాలానగర్ డివిజన్‌కు చేరుకుంటుంది. 121 డివిజన్ పరిధిలో నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలను ఇప్పటికే పూర్తిగా తొలగించాం. ఇతర కాలనీల్లోని నాలాల్లో పేరుకుపోయిన మట్టి (సిల్ట్) కూడా తొలగిస్తున్నాం. వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో ముంపు ప్రాంతాలు ఎక్కడా లేవు.

- ప్రసన్న, ఏఈ, కూకట్‌పల్లి

వెంటనే తొలగించాలి



మూసాపేట పరిధిలో నాలాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించే పనులను ఇప్పటికే మొదలుపెట్టారు. ఓపెన్ నాలాల్లో వ్యర్థాలను తొలగించారు. కబీర్‌నగర్‌తో పాటు పలు కాలనీల్లో స్లాబ్ వేసిన నాలాల్లో మాత్రం వ్యర్థాలను తొలగించడం లేదు. వర్షాకాలంలో వరదనీరు ఎక్కువగా వస్తే మ్యాన్‌హోల్ ద్వారా రోడ్లపైకి చేరి ఇళ్లలోకి వచ్చే ప్రమాదం ఉంది. స్లాబ్ వేసి ఉన్న నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించాలి.

- సతీష్‌చారి, కబీర్‌నగర్

తులసీనగర్ సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకారం

అల్లాపూర్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని తులసీ నగర్‌లో ఇటీవల జరిగిన సంక్షేమ సంఘం ఎన్నికల్లో అంకిత్ సింగ్ ఎన్నికైన విషయం విదితమే. ఈ సందర్భంగా ఆదివారం కాలనీ కమ్యూనిటీ హాల్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తులసి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంకిత్ సింగ్ కాలనీ అభివృద్ధికి పాటుపడతానని, కాలనీవాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు సమష్టి కృషితో పరిష్కారిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పులిగొల్ల శ్రీనివాస్, పాండు, విజయ్ సిద్ర, శ్రీకాంత్, చింటు, దామోదర్, కిషన్, దుర్గారాం, రాజు, రామారావు, బంటి, మనోజ్, ఉమేశ్, మోహిత్, సుమలత పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న తులసీ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

హోటల్ ఎదుట వ్యక్తి మృతి



ఎరుకల రాములు

కూకట్‌పల్లి, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): భార్యతో విడిపోయి ఒంటరిగా జీవిస్తున్న ఓ వ్యక్తి హోటల్ ఎదుట మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గౌతమ్‌నగర్‌లో నివసిస్తున్న తిరుపతమ్మకు ఎరుకల రాములు (45)తో 24 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. భార్యతో గొడవపడిన రాములు కొన్నేళ్ల క్రితమే ఇంటినుంచి వెళ్లిపోయాడు. కూలీపని చేసుకుంటూ ఫుట్‌పాత్‌పైనే పడుకునేవాడు. ఈనెల 15న పోలీసులు ఫోన్‌చేసి హోటల్ వద్ద ఓ వ్యక్తి మృతి ఉన్నాడని సమాచారం ఇవ్వడంతో అక్కడకి వెళ్లి చూడగా చనిపోయిన వ్యక్తి తన భర్త రాములని పోలీసులకు తెలపడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

హైదర్‌నగర్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన ఆరుగురు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. వారికి మంజూరైన 2.20 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆదివారం వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. నియోజకవర్గంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, నరేష్‌ముదిరాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ఉత్సాహంగా 5కే.. 10కే రన్



కార్యక్రమంలో పాల్గొన్న యువత

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 15(ఆంధ్రజ్యోతి): అశోకా వన్ మాల్ ఆధ్వర్యంలో ఆదివారం కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్ రోడ్డుపై 5కే, 10కే రన్ నిర్వహించారు. ఆరోగ్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం రన్ నిర్వహించినట్లు మాల్ ఎండీ ఎస్.జైదీప్ రెడ్డి తెలిపారు. యువతీ, యువకులు, ఆరోగ్య ప్రేమికులు ఉల్లాసంగా పాల్గొన్నారు. విన్నర్, రన్నర్‌లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

ఘనంగా నూకాంబిక అమ్మవారి జాతర

హైదర్‌నగర్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): ఆల్విన్ కాలనీ డివిజన్ సాయినగర్‌లోని ఎర్రపోచమ్మ ఆలయం వద్ద గౌరిసేవా సంఘం ఆధ్వర్యంలో నూకాంబిక అమ్మవారి జాతరను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు ఆరెకపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, జగద్గిరిగుట్ట ఇన్‌స్పెక్టర్ నర్సింహ హాజరై ప్రత్యేక పూజలు చేసి సారె, ఘటాల ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎర్రపోచమ్మ ఆలయం నుంచి చిత్తారమ్మ ఆలయం వరకు పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ఎమ్మెల్యే గాంధీ బోనాలు సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.



ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

బోనాల నిధులకు దరఖాస్తు చేసుకోండి

బోనాలు ఘనంగా జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని, ఈ అవకాశాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్ని మతాలను సమానంగా ఆదరిస్తారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే బోనాల వేడుకలకు ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ప్రభుత్వం నుంచి నిధుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు దేవాలయం పేరుమీద ఉన్న లెటర్‌హెడ్, దేవాలయం ఫొటోలు, దేవాలయం స్టాంప్, దేవాలయం పాన్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ కాపీ, రిజిస్ట్రేషన్ పత్రం జిరాక్స్, దేవాలయం చైర్మన్, కార్యదర్శి ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలు జత చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రోడ్డుకు అడ్డంగా పూడిక మట్టి



రామారావు నగర్‌లో కుప్పలుగా పోసిన నాలా నుంచి వెలికి తీసిన పూడిక

అల్లాపూర్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని రామారావు నగర్ నాలా అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. ఇటీవల జరిగిన నాలాలోని పూడిక తీత పనులతో రామారావు నగర్ రహదారిలో గుట్టలుగా పోసిన పూడిక మట్టి రోడ్డుకు అడ్డంగా పడి ఉండటంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులను అడగడంతో మట్టి ఇంకా పచ్చిగా ఉందని, ఆరిన తరువాత దాన్ని తరలిస్తామన్నారు.

వివేకానందనగర్ డివిజన్‌లో బీజేపీ చలోబస్తీ



ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకుంటున్న బీజేపీ నాయకులు

హైదర్‌నగర్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు వంశీరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు చలో బస్తీ కార్యక్రమం సుమిత్రనగర్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. పింఛన్లు, రేషన్‌కార్డుల రాక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారని నాయకులు తెలిపారు. అదేవిధంగా 11 ఏళ్లపాటు ప్రధాని మోదీ పాలనపై ప్రజల అభిప్రాయం తెలుసుకుని చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాసశక్తి కేంద్రం ఇన్‌చార్జి లలితారెడ్డి, నాయకులు నామాల శ్రీనివాస్, శ్రీహరియాదవ్, హరిప్రియ, దత్తాత్రేయ, కె.వేణు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మురళీకృష్ణ ఆలయ బ్రహ్మోత్సవాలు



ప్రత్యేక అలంకరణలో మురళీకృష్ణ స్వామి

భెల్‌కాలనీ, జూన్ 15(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని రుక్మిణీ సత్యభామ సమేత మురళీకృష్ణ స్వామి దేవాలయంలో నాలుగు రోజుల పాటు జరిగిన దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ముగింపు వేడుకల సందర్భంగా నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి. ప్రాతఃకాల ఆరాధన, ప్రాభోదిక సేవాకాలం, శాంతి పాఠం, వేదవిన్నపం, మంగళారాధన, నిత్యహోమం, సంతాన వేణుగోపాల స్వామి హోమం, మహాపూర్ణాహుతి నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

పేదల కోసం పనిచేసే పార్టీ సీపీఎం

- రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శి యాదయ్య



కార్యక్రమంలో మాట్లాడుతున్న పగడాల యాదయ్య

రాయదుర్గం, జూన్ 15(ఆంధ్రజ్యోతి): సీపీఎం నిరంతరం పేద ప్రజల కోసం పనిచేస్తుందని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి, గండిపేట మండలాల ముఖ్య కార్యకర్తల శిక్షణ తరగతులను గచ్చిబౌలి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో 11ఏళ్లుగా ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య విభజన తీసుకొచ్చి పరిపాలన చేస్తుందన్నారు. ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, జగదీష్, శోభన్, మాణిక్యం, ప్రవీణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

హైదర్‌నగర్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన ఆరుగురు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. వారికి మంజూరైన రూ.2.20 లక్షల విలువైన చెక్కులను ఆదివారం వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. నియోజకవర్గంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, నరేష్‌ముదిరాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకుంటున్న బీజేపీ నాయకులు

వివేకానందనగర్ డివిజన్‌లో బీజేపీ 'చలో బస్తీ'

హైదర్‌నగర్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు వంశీరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు చలోబస్తీ కార్యాక్రమం సుమిత్ర నగర్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. పింఛన్లు, రేషన్‌కార్డుల రాక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారని నాయకులు తెలిపారు. అదేవిధంగా 11 ఏళ్లపాటు ప్రధాని మోదీ పాలనపై ప్రజల అభిప్రాయం తెలుసుకుని చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాసశక్తి కేంద్రం ఇన్‌చార్జి లలితారెడ్డి, నాయకులు నామాల శ్రీనివాస్, శ్రీహరియాదవ్, హరిప్రియ, దత్తాత్రేయ, కె.వేణు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి

గచ్చిబౌలి, జూన్ 15(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని జోనల్ కమిషనర్ హేమంత్ తెలిపారు. శేరిలింగంపల్లి, చందానగర్, పటాచెరువు, యూసుఫ్‌గూడ సర్కిళ్లతో పాటు జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గచ్చిబౌలి, జూన్ 15(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రూ.1.60 కోట్ల రూపాయలతో చేయనున్న పనులకు సోమవారం శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఓ ప్రకటనలో తెలిపారు. కొండాపూర్, శ్రీరాంనగర్, మసీదుబండ ప్రాంతాల్లో పనులను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమాలకు కొండాపూర్, శేరిలింగంపల్లి డివిజన్ల కార్పొరేటర్లు అమీద్ పటేల్, రాగం నాగేందర్‌యాదవ్ హాజరవుతారని చెప్పారు.

ఘనంగా తిరునక్షత్ర పూజలు



తులసి మాలలతో దర్శనమిస్తున్న స్వామివారు

భెల్‌కాలనీ, జూన్ 15(ఆంధ్రజ్యోతి): జ్యేష్టమాసం, తిరునక్షత్రం సందర్భంగా ఆదివారం బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష అభిషేకాలు జరిగాయి. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా గర్భాలయంలో సంప్రోక్షణ, స్వామివారి మూల విగ్రహానికి విశేష ఫలపంచామృతాభిషేకం, పుష్పార్చన, సహస్రనామార్చన, ప్రత్యేక హోమం నిర్వహించారు. స్వామివారి మహామండపంలో సుగంధపుష్పాలతో అలంకరించిన పీఠంపై ఉత్సవమూర్తులకు దివ్యకల్యాణం జరిపించారు. దేవాలయ ప్రధాన అర్చకుడు కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో జరిగిన కల్యాణ మహోత్సవంలో కార్మికులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో మురళీకృష్ణ స్వామి

ముగిసిన మురళీకృష్ణ ఆలయ బ్రహ్మోత్సవాలు

భెల్‌కాలనీ, జూన్ 15(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని రుక్మిణీ సత్యభామ సమేత మురళీకృష్ణ స్వామి దేవాలయంలో నాలుగు రోజుల పాటు జరిగిన దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ముగింపు వేడుకల సందర్భంగా నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి. ప్రాతఃకాల ఆరాధన, ప్రాభోదిక సేవాకాలం, శాంతి పాఠం, వేదవిన్నపం, మంగళారాధన, నిత్యహోమం, సంతాన వేణుగోపాల స్వామి హోమం, మహాపూర్ణాహుతి నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.



పూడిక తీసి నాలా పక్కనే వేసిన మట్టి

పూడికతీత మట్టిని తరలించాలి

హైదర్‌నగర్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ నాలాలో పూడిక తీసి నాలా పక్కనే వేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు తీసిన పూడిక మళ్లీ నాలాలో చేరే అవకాశం ఉంది. వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

పూడుకుపోయిన నాలాలు..

పొంచి ఉన్న ప్రమాదం



గురువారం కురిసిన వర్షానికి నీట మునిగిన వ్యాపార సముదాయాలు

- రహదారుల విస్తరణతో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ
- నిర్మాణ వ్యర్థాలతో నిండిన నాలాలు
- అసంపూర్తి పనులతో ముంపు సమస్యలు
- వరద నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు

భెల్‌కాలనీ, జూన్ 15(ఆంధ్రజ్యోతి): రహదారుల విస్తరణతో నాలాలు పూడుకుపోవడంతో ఇటీవల కురిసిన వర్షానికి పలు ప్రాంతాలు నీటమునిగాయి. చందానగర్ జాతీయ రహదారి నుంచి బీహెచ్‌ఈఎల్ చౌరస్తా మీదుగా అశోక్‌నగర్ వరకు నిర్మించిన ఫ్లైఓవర్ కోసం జాతీయ రహదారితో పాటు అప్రోచ్‌రోడ్లను సైతం తొలగించారు. అలాగే జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న నాలాలను సైతం పూడ్చివేసి రోడ్ల విస్తరణ పనులు చేపట్టారు. బ్రిడ్జి నిర్మాణం కొలిక్కి రావడంతో ఫ్లైఓవర్‌కి ఇరువైపులా రోడ్ల విస్తరణ పనులు చేపట్టి పూర్తి చేశారు. రోడ్ల విస్తరణ పనుల వల్ల నాలాలు పూర్తిగా పూడుకుపోగా, వాటిపై అధికారులు దృష్టి సారించకపోవడంతో ముంపు సమస్య తలెత్తింది.

మోటర్ల ద్వారా వర్షపు నీటిని తొలగిస్తున్న దృశ్యం



సరైన చర్యలు తీసుకోనందునే?

గురువారం కురిసిన భారీ వర్షంతో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న దుకాణ సముదాయాలు, వ్యాపార కేంద్రాల్లోకి నీరు చేరగా, సెల్లార్లు పూర్తిగా నీట మునిగాయి. 15 మోటార్లతో వర్షపు నీటిని తొలగించినప్పటికీ దుకాణాలలో సామగ్రి, కంప్యూటర్లు, ముడిసరుకులు పూర్తిగా పాడైపోయాయి. దీంతో వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇర్షపు నీటి ప్రవాహం కోసం సరైన నాలాలు లేకపోవడం, మరోపక్క నాలాల నిర్మాణం నత్తనడకను జరుగుతుండడంతో వరదనీరు రోడ్లపై నిలిచిపోయింది. జాతీయ రహదారికి ఆనుకుని జరుగుతున్న నాలాల నిర్మాణాలపై అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం వల్లే సెల్లార్లలో నీరు చేరిందని ప్రజలు వాపోతున్నారు. లింగంపల్లి ప్రధాన నాలా నిర్మాణ వ్యర్థాలు, చెత్తకుప్పలతో పూడుకుపోగా వర్షపు నీరు ప్రధాన నాలాకు అనుసంధానం చేయకపోవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రానున్న వర్షాకాలంలో సమస్య మరింత పెరిగే ప్రమాదముందని స్థానికులు, వ్యాపారులు భయాందోళనకు గురవుతున్నారు.



అసంపూర్తిగా వదిలేసిన నాలా పనులు

తీవ్రంగా నష్టపోతున్నాం



వర్షపు నీరు ప్రవహించే మార్గం సక్రమంగా లేకపోవడంతో నీరు రోడ్లపైనే నిలిచిపోతుంది. వర్షానికి వ్యాపారకేంద్రాలు నీట మునుగుతుండడంతో తీవ్రంగా నష్టపోతున్నాం. ఒక్కరోజు వ్యాపారం జరగకపోతే ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నాలాల విస్తరణ పనులు, అనుసంధానం సక్రమంగా చేసి వర్షపునీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలి.

- అబ్బులు, చిరువ్యాపారి

నాలాల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి



ప్రధాన రహదారులకు ఇరువైపులా జరుగుతున్న నాలాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి. వర్షపునీరు ప్రవహించే విధంగా అనుసంధానం చేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఒక్క వర్షానికే దుకాణాలు నీట మునిగాయి. రోడ్లపై నీరు చేరడంతో వ్యాపారాలు సాగడం లేదు.

- రమేష్, వ్యాపారి, లింగంపల్లి

ఘనంగా నూకాంబిక అమ్మవారి జాతర

హైదర్‌నగర్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ సాయినగర్‌లోని ఎర్రపోచమ్మ ఆలయం వద్ద గౌరిసేవా సంఘం ఆధ్వర్యంలో నూకాంబిక అమ్మవారి జాతరను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, జగద్గిరిగుట్ట ఇన్‌స్పెక్టర్ నర్సింహ హాజరై ప్రత్యేక పూజలు చేసి సారె, ఘటాల ఊరేగింపును ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఎర్రపోచమ్మ ఆలయం నుంచి చిత్తారమ్మ ఆలయం వరకు పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ఎమ్మెల్యే గాంధీ బోనాలు సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగన ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.

బోనాల నిధులకు దరఖాస్తు చేసుకోండి

బోనాలు ఘనంగా జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తుందని, ఈ అవకాశాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్ని మతాలను సమానంగా ఆదరిస్తారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే బోనాల వేడుకలకు ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ప్రభుత్వం నుంచినిధుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు దేవాలయం పేరుమీద ఉన్న లెటర్‌హెడ్, దేవాలయం ఫొటోలు, దేవాలయం స్టాంప్, దేవాలయం పాన్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ కాపీ, రిజిస్ట్రేషన్ పత్రం జిరాక్స్, దేవాలయం చైర్మన్, కార్యదర్శి ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలు జత చేసి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.



ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడతాం

- రంగారెడ్డి జిల్లా సీపీఎం కార్యదర్శి పగడాల యాదయ్య

రాయదుర్గం, జూన్ 15(ఆంధ్రజ్యోతి): సీపీఎం నిరంతరం పేద ప్రజల కోసం పనిచేస్తుందని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి, గండిపేట మండలాల ముఖ్య కార్యకర్తల శిక్షణ తరగతులను గచ్చిబౌలి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో 11ఏళ్లుగా ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య విభజన తీసుకొచ్చి పరిపాలన చేస్తుందన్నారు. ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు బాస్కర్, జగదీష్, శోభన్, మాణిక్యం, ప్రవీణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పగడాల యాదయ్య



కార్యక్రమంలో పాల్గొన్న యువత

ఉత్సాహంగా 5కే, 10కే రన్

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 15(ఆంధ్రజ్యోతి): అశోకా వన్ మాల్ ఆధ్వర్యంలో ఆదివారం కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్ రోడ్డుపై 5కే, 10కే రన్ నిర్వహించారు. ఆరోగ్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం రన్ నిర్వహించినట్లు మాల్ ఎండీ ఎస్.జైదీప్ రెడ్డి తెలిపారు. యువతీ, యువకులు, ఆరోగ్య ప్రేమికులు ఉల్లాసంగా పాల్గొన్నారు. విన్నర్, రన్నర్‌లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

ప్రభుత్వ పథకాలతో పేదలకు మేలు

- కూన శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలతో పేదలకు మేలు జరుగుతోందని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఆదివారం షాపూర్‌నగర్‌లోని తన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురితో ఆయన మాట్లాడుతూ సమస్యలను అడిగితెలుసుకొన్నారు. ప్రజల వద్దనుంచి వచ్చిన ఆహ్వానాలు, వినతులపై సానుకూలంగా స్పందించారు. శ్రీశైలంగౌడ్ ప్రత్యేక చొరవతో జోష్లో కంపెనీ కార్మికుల సమస్యలు పరిష్కారమైన సందర్భంగా యూనియన్ సభ్యులు కూనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువవికాస్ పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న తులసీనగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

తులసీనగర్ సంక్షేమ సంఘం సభ్యుల ప్రమాణస్వీకారం

అల్లాపూర్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని తులసీనగర్‌లో ఇటీవల జరిగిన సంక్షేమ సంఘం ఎన్నికల్లో అంకిత్ సింగ్ ఎన్నికైన విషయం విదితమే. ఈ సందర్భంగా ఆదివారం కాలనీ కమ్యూనిటీ హాల్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తులసి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంకిత్ సింగ్ కాలనీ అభివృద్ధికి పాటుపడతానని, కాలనీవాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు సమష్టి కృషితో పరిష్కారిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పులిగొల్ల శ్రీనివాస్, పాండు, విజయ్ సిద్ర, శ్రీకాంత్, చింటు, దామోదర్, కిషన్, దుర్గారాం, రాజు, రామారావు, బంటి, మనోజ్, ఉమేశ్, మోహిత్ పాల్గొన్నారు.

హోటల్ ఎదుట వ్యక్తి మృతి

కూకట్‌పల్లి, జూన్ 15(ఆంధ్రజ్యోతి): భార్యతో విడిపోయి ఒంటరిగా జీవిస్తున్న ఓ వ్యక్తి హోటల్ ఎదుట మృతిచెందిన సంఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గౌతమ్‌నగర్‌లో నివసిస్తున్న తిరుపతమ్మకు ఎరుకుల రాములు (45)తో 24 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. భార్యతో గొడవపడిన రాములు కొన్నేళ్ల క్రితమే ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కూలీపని చేసుకుంటూ ఫుట్‌పాత్‌పైనే పడుకునేవాడు. ఈనెల 15న పోలీసులు ఫోన్‌చేసి హోటల్ వద్ద ఓ వ్యక్తి మృతి ఉన్నాడని సమాచారం ఇవ్వడంతో అక్కడకి వెళ్లి చూడగా చనిపోయిన వ్యక్తి తన భర్త రాములని పోలీసులకు తెలపడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, జూన్ 15(ఆంధ్రజ్యోతి): సాయినగర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు సాయిరాంనగర్ కాలనీలో విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు. గుల్‌మొహర్ పార్కు ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు గుల్‌మొహర్ పార్కు కాలనీ, ఎస్‌బీఐ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు. టీఎన్‌జీఓ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు టీఎన్‌జీవోకాలనీ, రంగారెడ్డి, కేంబ్రిడ్జి స్కూల్, అలయ్‌బలై చౌరస్తాలో విద్యుత్ ఉండదు. సెక్రటేరియట్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు సెక్రటేరియట్ కాలనీ, అలయ్‌బలై చౌరస్తా, టీఎన్‌జీవో కాలనీ, కాళోజీ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు.

కుత్బుల్లాపూర్ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌ను అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని ఎంఎన్‌రెడ్డినగర్ శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ కమ్యూనిటీ హాల్లో ఎమ్మెల్యేను 3వ సారి గెలిచినందుకు కమిటీ సభ్యులు గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ, నిండుమనస్సుతో తనను ఆశీర్వదించి గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. కాలనీలోని శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణం పనులకు దాతలు చెక్కులను అందించారు. వారిని ఎమ్మెల్యే వివేకానంద్ శాలువాలతో సత్కరించారు. ఆలయాలను అభివృద్ధి పరుచుకోవడానికి ముందుకు రావాలని ఎమ్మెల్యే కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌రెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్, దేవాలయ కమిటీ చైర్మన్ ఎస్ గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి భరత్, దేవాలయం ప్రధాన కార్యదర్శి శివరామిరెడ్డి, కోశాధికారి రాము, కాలనీ వాసులు, మహిళలు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు. చింతల్ చెరుకుపల్లి కాలనీ శ్రీ కృష్ణ ఆలయ కమ్యూనిటీ హాల్ నూతన నిర్మాణానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఎంపీ నిధులతో రూ.15 లక్షలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘ సభ్యులు ఆయన కార్యాలయంలో కలిసి తమ సమస్యలను వివరించారు. బాలయ్యనగర్‌లో బీరప్ప గుడి, చింతల్ చెరుకుపల్లి కాలనీ శ్రీకృష్ణ ఆలయానికి స్థలాన్ని ఇప్పించాలని ఎంపీని కోరారు.

ఐదో అంతస్తుపై నుంచి పడి కార్మికుడి దుర్మరణం

బోరబండ, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): ఐదో అంతస్తులో పనిచేస్తున్న కార్మికుడు ప్రమాదవశాత్తు కిందపడడంతో మృతిచెందాడు. ఈ సంఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కార్మికనగర్‌లో శనివారం జరిగింది. పోలీసులు, మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిస్సా పర్లాకిమిడి ప్రాంతానికి చెందిన కైలాష్ ప్రధాన్(26) రహ్మత్‌నగర్ డివిజన్ కార్మికనగర్‌లో భార్య దీప ప్రధాన్‌తో కలిసి నివసిస్తున్నాడు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కార్మికనగర్‌లో పెయింటింగ్ కాంట్రాక్టర్ జంగయ్యకు చెందిన ఇంటి ఐదో అంతస్తులో పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పక్కభవనం రెండో అంతస్తుపై పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని హుటాహుటిన సనత్‌నగర్ సెయింట్ థెరిస్సా ఆస్పత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు కాగా, ఈ దంపతులకు 10 రోజులు క్రితమే కుమారుడు జన్మించాడు. మృతుడి కుటుంబసభ్యులు బోరబండ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



కూకట్‌పల్లి డివిజన్ వాసులకు ఆట వస్తువులు అందజేస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

క్రీడలతో మానసిక ఉల్లాసం

కూకట్‌పల్లి, జూన్ 15(ఆంధ్రజ్యోతి): బిజీ లైఫ్‌తో ప్రజలు ఒత్తిడికి గురవుతున్నారని కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి డివిజన్‌కు చెందిన పలు అసోసియోషన్‌ల సభ్యులకు, యువకులకు క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్‌తో పాటు పలురకాల క్రీడా సామగ్రిని కార్పొరేటర్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీరం ధృడంగా అవుతుందన్నారు. ప్రతిరోజూ ఉదయం సాయంత్రం తమకు ఇష్టమైన క్రీడలను ఆడుకోవాలని సూచించారు. యువత మత్తుకు బానిస కాకుండా క్రిడల్లో రాణించాలన్నారు.

ఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలను కాపాడుతుంది

రాయదుర్గం, జూన్ 15(ఆంధ్రజ్యోతి): ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంటినెంటల్ ఆస్పత్రిలో ఇన్‌హౌస్ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ నిర్వహించారు. మూడు రోజులుగా సుమారు 100మందికి పైగా రక్తదానం చేసినట్లు ఆస్పత్రి వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ గురు ఎన్‌రెడ్డి తెలిపారు. ఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలను కాపాడుతుందని, అత్యవసర సమయంలో విలువైన ప్రాణాలను కాపాడటానికి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు.

ఎట్టకేలకు ట్రైబల్ వెల్ఫేర్‌కు దక్కిన స్థలం

ఇరవై ఏళ్లుగా కబ్జా దారుల తిష్ట

- ప్రభుత్వం నిధులు కేటాయించడంతో మొదలైన నిర్మాణాలు
- గండిమైసమ్మ మండల పరిధిలోని స్థలంలో చకచకా పనులు

దుండిగల్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి) : మేడ్చల్ జిల్లా ట్రైబల్ ఎస్సీ వెల్ఫేర్ సంస్థకు సంబంధించిన భవన నిర్మాణాల కోసం గండిమైసమ్మ, దుండిగల్ మండల రెవెన్యూ పరిధిలో 2.20 ఎకరాల స్థలంలో ఎట్టకేలకు ప్రహరీ పనులు మొదలయ్యాయి. డీ పోచంపల్లి సర్వేనెంబరు 120/11లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి, 20 సంవత్సరాలుగా గృహ నిర్మాణాలు చేపట్టి నివాసాలు ఏర్పరచుకున్నారు. ఈ భూమిలో చాలా మంది కబ్జాదారులు గదులు నిర్మించుకోగా మరి కొందరయితే ఆలయాన్ని నిర్మించుకున్నారు. ఇంకొందరు మసీదు స్థలం అంటూ టెంట్లు వేసి



ఒక వైపు కొనసాగుతున్న ప్రహరీ పనులు



ట్రైబల్ ఎస్సీ వెల్ఫేర్ సంస్థకు కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసి నిర్మించిన కట్టడాలు

ప్రార్థనలు చేసుకుంటున్నారు. ఈ స్థలం వాస్తవంగా కొన్నేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం ట్రైబల్ ఎస్సీ వెల్ఫేర్ సంస్థకు కేటాయించింది. కానీ సంబంధిత అధికారులు ఇప్పటి వరకు నిర్మాణం చేపట్టలేదు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిధులు విడుదల చేసింది. దీంతో సంబంధిత అధికారులు భూమిని సర్వే చేయించి అక్కడ ఖాళీగా ఉన్న 2.20 ఎకరాల భూమిని గుర్తించి, పునాదులు తవ్వి, బెస్‌మెంట్ నిర్మాణంతో పాటు ప్రహరీ పనులను మొదలుపెట్టారు.

సర్వే సమయంలో అడ్డుకున్న స్థానికులు

ఈ భూమిలో కొన్నిరోజుల కిందట సర్వే మొదలు పెట్టినప్పటి నుంచి ట్రైబల్ ఎస్సీ వెల్ఫేర్ సంస్థ అధికారులకు కబ్జా దారుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. పోలీసుల సహకారంతో రెవెన్యూ అధికారులు ఎట్టకేలకు సర్వే పూర్తి చేయించారు. ఈ స్థలాన్ని ఆక్రమించుకొని వున్న ఆక్రమణ దారులు రెండు గదులను నిర్మించారు. ఇప్పటి వరకు ఆ స్థలంలో పూర్తిస్థాయిలో కంకర, ఇసుక, వాహనాల పార్కింగ్ వంటివి ఉంచి అధికారులెవరూ లోపలికి రాకుండా అడ్డుకున్నారు.



మరోవైపు కొనసాగుతున్న బేస్‌మెంట్ నిర్మాణం

కొందరు 59 జీవో కింద ప్రభుత్వానికి డబ్బులు చెల్లించామని, 2 నుంచి 300 గజాల స్థలం వరకు కంచె వేసుకున్నారు. ఆ స్థలంలోకి ఎవ్వరూ రాకుండా కోర్టు ద్వారా ఆర్డర్ కూడా తెచ్చుకున్నారు. దీంతో పాటు ప్రధాన రోడ్డుకు ఆనుకొని

పేద విద్యార్థుల కోసం భవనాలు నిర్మిస్తాం

మేడ్చల్ జిల్లా గండిమైసమ్మ, దుండిగల్ మండలం డి పోచంపల్లి సర్వేనెంబరు 120లో ప్రభుత్వం కేటాయించిన 2.20 ఎకరాల భూమిలో పేద పిల్లల చదువులు, వారి భవిష్యత్తు కోసం మూడు హాస్టల్ బిల్డింగ్‌లు, అందులో బాల బాలికల కోసం ఒకటి, మరొకటి బాయ్స్ హాస్టల్, మూడవది పీజీ విద్యార్థుల సౌకర్యార్థం మూడు భవనాలను నిర్మించ తలపెట్టింది. ప్రస్తుతం ఈ స్థలంలో రూ. 50 లక్షలతో ప్రహరీ నిర్మాణం జరుగుతుంది. దానికి గేటును కూడా ఏర్పాటు చేయిస్తాం. ఆ తరువాత భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాగానే హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తాం. ఈ స్థలాన్ని కాజేయడానికి స్థానికుల నుంచి అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. స్థలం తమదేనంటూ వారు కోర్టుకు వెళ్లారు. అయినా రెవెన్యూ అధికారులు, పోలీసుల సహకారంతో ప్రహరీ చుట్టూ పనులు కొనసాగుతున్నాయి.

- వినోద్, మేడ్చల్ జిల్లా ట్రైబల్ ఎస్సీ వెల్ఫేర్ సంస్థ నిర్వాహకులు

ఉన్న మరో వ్యక్తి 150 గజాల్లో ఇల్లు నిర్మించుకొని మరో 150 గజాలను ఆక్రమించి, వెనుక వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసుకొని రేకులతో రెండు షెటర్లను నిర్మించి వాటిని అద్దెకిచ్చాడు. దాని చుట్టూ చెట్లను తొలగించకుండా స్థానిక మహిళలతో అధికారులకు అడ్డుకుంటూ, ఆ స్థలాన్ని కబ్జా చేశాడు. ఈ విషయంలో అధికారులు కూడా పూర్తిస్థాయి చర్యలు తీసుకోవడానికి సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ ట్రైబల్ ఎస్సీ వెల్ఫేర్ సంస్థ ద్వారా నిర్మించే హాస్టల్స్, కళాశాలలు పేద కుటుంబాల పిల్లలకు మేలు జరిగే అవకాశం ఉంది.



విరాట్ విశ్వకర్మ భగవాన్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

శిల్పకళకు ఆద్యుడు విశ్వకర్మ : ఎమ్మెల్యే వివేకానంద్

షాపూర్‌నగర్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): శిల్పకళకు ఆద్యుడు విశ్వకర్మ అని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. ఆదివారం సూరారం డివిజన్ పరిధిలోని విశ్వకర్మకాలనీలో ఏర్పాటుచేసిన విరాట్ విశ్వకర్మ భగవాన్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ ప్రాచీన శిల్పకళకు ఆద్యుడని అన్నారు. ప్రతీ సంవత్సరం విశ్వకర్మ జయంతి కుత్బుల్లాపూర్‌లో ఘనంగా నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.హేమలత సురేష్‌రెడ్డి, విశ్వకర్మకాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందం, పోచమ్మ దేవాలయం చైర్మన్ జీవన్‌రెడ్డి, విరాట్ విశ్వబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు పి.కృష్ణమాచారి, లక్షణాచారిపాల్గొన్నారు.



రేషన్ దుకాణం ఎదుట బ్యాగులు, వాటర్ బాటిళ్లను క్యూలో పెట్టిన పేదలు

రేషన్ దుకాణాలలో పడిగాపులు

కుత్బుల్లాపూర్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రతిష్టాత్మకంగా మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం జూన్ లోనే ఇచ్చేందుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. దీంతో సమయానికి రేషన్ దుకాణాలు తెరువకపోవడంతో సరుకుల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. త్వరగా బియ్యం తెచ్చుకుందామని షాపుకు వచ్చిన వారికి చేదు అనుభవం ఎదురైంది. ఆదివారం ఉదయం 9.30 వరకు కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి సంజీవయ్యనగర్‌లో రేషన్ దుకాణం తెరువకపోవడంతో ప్రజలు పడిగాపులు కాశారు. క్యూలో నిల్చుని అలసిపోయిన వారంతా వెంట తెచ్చుకున్న బ్యాగులు, వాటర్ బాటిళ్లను క్యూ లైన్‌లో పెట్టి పక్కన కూర్చోవడం కన్పించింది.

కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శంకరమ్మకు నివాళులు

దుండిగల్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ ద్వారకానగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శంకరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం జరిగిన దశదిన కర్మకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంగా ఉండాలని సూచించారు.



గొడుగులను పంపిణీ చేసిన వాసవి క్లబ్ సుచిత్రా సభ్యులు

బెంచీలు, గొడుగుల పంపిణీ

పేట్‌బషీరాబాద్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని వాసవీ క్లబ్ సుచిత్రా ఆధ్వర్యంలో పేట్‌బషీరా బాద్ పోలీస్ స్టేషన్‌లో కూర్చోవడానికి రెండు బెంచీలు, గోశాలలో గరుడ స్తంభం, చెప్పులు కుట్టే వారికి గొడుగు, కిట్స్‌ను అందజేసి నలుగురిని సన్మానించారు. కుత్బుల్లాపూర్ హనుమాన్ టెంపుల్ పక్కన ఉచితంగా షుగర్, దంత వైద్య పరీక్షలు 100 మందికి నిర్వహించారు.

'ప్రజావాణి'ని వినియోగించుకోండి : డీసీ మల్లారెడ్డి

కుత్బుల్లాపూర్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ కార్యాలయం ఆవరణలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉప కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజల నుంచి నేరుగా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి

షాపూర్‌నగర్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): సర్వేనంబర్ 79లోని ప్రభుత్వ భూమిలో అక్రమాలకు అడ్డాగా మారింది. ప్రభుత్వం పేద రజకుల కోసం కేటాయించిన దోబీ ఘాట్ స్థలం పక్కనే ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలంలో కొందరు గుడి స్థలాల పేరుతో చిన్న చిన్నప్లాట్లు చేసి విక్రయిస్తున్నారు. గుడికి పోయే కమాన్ వద్ద తాజాగా షెడ్‌ను నిర్మిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గుడి స్థలంలో రూంలు, షెడ్లు నిర్మిస్తూ, ఎమ్మెల్యే అనుచరులుగా చెప్పుకొనే కొందరు అక్రమాలకు పాల్పడుతూ సొమ్ముచేసుకొంటున్నారని సర్వత్రా ఆరోపణలు ఉన్నాయి. గుడి స్థలంలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని, అక్రమాలకు పాల్పడేవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



సర్వేనంబర్ 79లో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్ ఇదే



నడవలేని స్థితిలో ఉన్న రోడ్డు (ఫైల్)



సీసీ రోడ్డు వేసిన దృశ్యం

ఎన్టీఆర్‌నగర్‌లో సీసీ రోడ్లు వేశారు..

కుత్బుల్లాపూర్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌లో నడిచేందుకు వీల్లేకుండా అంతర్గత రహదారులు అనే శీర్షికన నెల రోజుల క్రితం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎన్టీఆర్‌నగర్‌లోని శ్రీసాయి లక్ష్మీ నర్సింహ నిలయం రోడ్డుతో పాటు ఇంటి నెంబర్ 49-190/145 సమీపంలోని రెండో రోడ్డులో సీసీ వేయించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి పత్రం ఇస్తున్న యాదవ్ సంఘం సభ్యులు

ఆలయ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంపీ నిధులు

జీడిమెట్ల, జూన్ 15 (ఆంధ్రజ్యోతి) : చింతల్ చెరుకుపల్లి కాలనీ శ్రీ కృష్ణ ఆలయ కమ్యూనిటీ హాల్ నూతన నిర్మాణానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఎంపీ నిధులతో రూ.15 లక్షలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘ సభ్యులు ఆయన కార్యాలయంలో కలిసి తమ సమస్యలను వివరించారు. అనంతరం బాలయ్యనగర్‌లో బీరప్ప గుడి, చింతల్ చెరుకుపల్లి కాలనీ శ్రీకృష్ణ ఆలయానికి స్థలాన్ని ఇప్పించాలని ఎంపీని కోరారు. కార్యక్రమంలో జానకిరామ్, శాంతకుమార్, సమ్మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్‌ను అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని ఎంఎన్ రెడ్డినగర్ శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ కమ్యూనిటీ హాల్లో ఎమ్మెల్యేను 3వ సారి గెలిచినందుకు కమిటీ సభ్యులు గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ, నిండుమనస్సుతో తనను ఆశీర్వదించి గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. కాలనీలోని శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణం పనులకు దాతలు చెక్కులను అందించారు. వారిని ఎమ్మెల్యే వివేకానంద్ శాలువాలతో సత్కరించారు. ఆలయాలను అభివృద్ధి పరుచుకోవడానికి ముందుకు రావాలని ఎమ్మెల్యే కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌రెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్, దేవాలయ కమిటీ చైర్మన్ ఎస్ గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి భరత్, దేవాలయం ప్రధాన కార్యదర్శి శివరామిరెడ్డి, కోశాధికారి రాము, కాలనీ వాసులు, మహిళలు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు. చింతల్ చెరుకుపల్లి కాలనీ శ్రీ కృష్ణ ఆలయ కమ్యూనిటీ హాల్ నూతన నిర్మాణానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఎంపీ నిధులతో రూ.15 లక్షలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘ సభ్యులు ఆయన కార్యాలయంలో కలిసి తమ సమస్యలను వివరించారు. అనంతరం బాలయ్యనగర్‌లో బీరప్ప గుడి, చింతల్ చెరుకుపల్లి కాలనీ శ్రీకృష్ణ ఆలయానికి స్థలాన్ని ఇప్పించాలని ఎంపీని కోరారు. కార్యక్రమంలో జానకిరామ్, శాంతకుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను గజమాలతో సన్మానిస్తున్న ఎంఎన్‌రెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

ప్రభుత్వ పథకాలతో పేదలకు మేలు: కూన

షాపూర్‌నగర్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలతో పేదలకు మేలు జరుగుతోందని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఆదివారం షాపూర్‌నగర్‌లోని తన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురితో ఆయన మాట్లాడుతూ సమస్యలను అడిగితెలుసుకొన్నారు. ప్రజల వద్దనుంచి వచ్చిన ఆహ్వానాలు, వినతులపై సానుకూలంగా స్పందించారు. శ్రీశైలంగౌడ్ ప్రత్యేక చొరవతో జోస్లో కంపెనీ కార్మికుల సమస్యలు పరిష్కారమైన సందర్భంగా యూనియన్ సభ్యులు కూనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువవికాస్ పథకాలద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.



రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీశైలంగౌడ్‌కు బొకే ఇచ్చి శాలువాతో సన్మానిస్తున్న కార్మిక నాయకులు

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి : వామపక్షం

షాపూర్‌నగర్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను ఆపి మావోయిస్టు పార్టీ నేతలతో చర్చలు జరపాలని వామపక్ష నేతలు అన్నారు. జూన్ 17న ఇందిరా పార్కువద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఆదివారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గోడపత్రికను విడుదల చేశారు. సీపీఐ జాతీయ సమితి సభ్యుడు యూసఫ్, జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సీపీఎం మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్, సీపీఐ ఎంఎల్ నాయకులు అంజయ్య, సత్యం, స్వాతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో మావోయిస్టుల ఏరివేత పేరుతో చంపుతామని బహిరంగంగా ప్రకటించడం మనిషి జీవించే హక్కును కాలరాయడమేనని చర్చలు జరపడానికి సిద్ధమని ప్రకటించినా ప్రభుత్వం స్పందించక పోవడం దారుణమన్నారు. ఆపరేషన్ కగార్ పేరిట అడవులను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేయడేమనని, పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే ఆపరేషన్ కగార్‌ను ఆపాల్సిందేనని వారు డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంకోసం ఇందిరా పార్కు వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.



ధర్నా గోడపత్రికను ఆవిష్కరిస్తున్న వామపక్ష నాయకులు

చిత్తు బొత్తు ఆట ఆడుతున్న 12 మంది అరెస్ట్

రూ. లక్షా73 వేల నగదు స్వాధీనం

పేట్‌బషీరాబాద్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి) : చిత్తు బొత్తు ఆట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసి 12 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ. లక్షా 73 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవరాంజల్ గ్రామంలోని సాయి గీతాశ్రమం ఎదురుగా గల ఖాళీ స్థలంలోని ఓ షెడ్డులో 12 మంది చిత్తు బొత్తు ఆట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు స్థావరంపై దాడి చేశారు. వీరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు 12 సెల్ ఫోన్‌లు, ఆరు ఆట ఆడే కాయిన్స్, నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.



సిల్వర్ జూబ్లీ వేడుకలు చేసుకున్న గాయత్రి గ్రామర్ హైస్కూల్ 1999-2000 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు

పాతికేళ్ల తర్వాత మళ్లీ కలిశారు

- స్నేహితులను కలుసుకునేందుకు విదేశాల నుంచి..
- సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హైదరాబాద్ సిటీ, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ ఆదర్శ్ నగర్‌లో ఉన్న గాయత్రి గ్రామర్ హైస్కూల్ 1999-2000 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు సిల్వర్‌జూబ్లీ వేడుకలు చేసుకున్నారు. బంజారా హిల్స్ తాజ్ డెక్కన్ హోటల్‌లో జరిగిన ఈ వేడుకలకు పలువురు పూర్వ విద్యార్థులు విదేశాల నుంచి వచ్చారు. పాతికేళ్ల తర్వాత కలుసుకోవడంతో వారంతా ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విలువలతో జీవించాలని, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా బతకాలని సూచించారు. సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ అలివేలు మంగతాయారుతో పాటు ఉపాధ్యాయులను విద్యార్థులు సత్కరించారు. గురువులు అందించిన విద్య వల్లే తామంతా ఉన్నత స్థితులకు చేరుకున్నామంటూ పూర్వ విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. 1999-2000 లో తమకు ఆయాగా సేవలందించిన మహిళకు నగదు బహుమతి ఇచ్చారు. కార్యక్రమంలో 65 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



ఉచిత వైద్యశిబిరంలో ధనరాజ్ యాదవ్ తదితరులు

ఉచిత వైద్యశిబిరాల నిర్వహణ అభినందనీయం

నిజాంపేట మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

నిజాంపేట్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి) : ఉచిత వైద్యశిబిరాల నిర్వహణ అభినందనీయమని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. నిజాంపేట 7వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌లో వెల్ఫేర్ అసోసియేషన్, రిచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం ఉచితంగా వైద్యశిబిరాలను ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిజాంపేట బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రవికిరణ్, మంజునాథ్, రాజేష్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ నాయక్, ఉపేందర్, శోభారాణి, మల్లారెడ్డి, బ్రహ్మచారి, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

పక్కదారి పడుతున్న గ్యాస్ సిలిండర్లు

కుత్బుల్లాపూర్/పేట్‌బషీరాబాద్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి) : పౌరసరఫరాల శాఖాధికారుల పర్యవేక్షణ లోపంతో డొమెస్టిక్ సిలిండర్లు అడ్డదారి పడుతున్నాయి. కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల గ్రామం సమీపంలోని సరోజిని గార్డెన్స్ ఎదురుగా ఓ టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను ఉపయోగిస్తున్నాడు. ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా మూడు సిలిండర్లతో వంటలు చేయడం కన్పిస్తోంది. ఏకంగా జాతీయ రహదారి పక్కనే బహిరంగంగా ఇలా డొమెస్టిక్ సిలిండర్లను దుర్వినియోగం చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.